V3 NEWS

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
సోమవారం
30-03-2026
RNI No : TGTEL/25/A1676
సంపుటి : 01 | సంచిక : 257 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



# కన్నవారికి అండగా కొత్త చట్టం

## 'తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత' బిల్లుకు శాసనసభ ఆమోదం

### పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారు

- పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవట్లేదు
- వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చాం
- సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు
- ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం
- తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలి
- ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులకు కూడా చట్టం వర్తిస్తుంది
- భక్తితో కాకపోయినా భయంతోనైనా తల్లిదండ్రులను చూసుకోవాలనేదే మా ప్రయత్నం: సీఎం రేవంత్ రెడ్డి

2

రాష్ట్రంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ వ్యవస్థల్లో వస్తున్న మార్పుల నేపథ్యంలో పెద్దలను నిర్లక్ష్యం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం "తల్లిదండ్రుల సంరక్షణ - ఉద్యోగుల బాధ్యత బిల్లు"ను రూపొందించింది. ఈ బిల్లును శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ద్వారా ఉద్యోగులు తమ తల్లిదండ్రులను సంరక్షించకపోతే వారి వేతనం నుంచి ఒక భాగాన్ని నేరుగా తల్లిదండ్రులకు అందించే విధానం అమల్లోకి రానుంది.

## ఆ పాపంలో నాకు భాగస్వామ్యం..

# నన్ను క్షమించండి

- బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవితాల్లో మార్పు తేలేకపోయా
- రెండున్నరేళ్లుగా పోరాటం చేస్తుంటే ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదు
- మిలియన్ మార్చ్ తరహాలో హైదరాబాద్ వీధుల్లో మార్చ్ చేసేందుకు ప్రణాళిక చేయాలి
- భవిష్యత్‌లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండొద్దనేది తెలంగాణ జాగృతి లక్ష్యం
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాలో కవిత



2

## ప్రపంచ శాంతిని భంగం చేస్తున్న

# యుద్ధం ఆగాలి

- యుద్ధాల వల్ల సాధారణ ప్రజలే తీవ్రంగా నష్టపోతారు
- పెరుగుతున్న ధరల భారం, ఇంధన సమస్యలకు యుద్ధమే కారణం
- మోడీ ప్రభుత్వం సరైన విధానాన్ని అవలంబించడంలో విఫలమైంది:ప్రొఫెసర్ కోదండరాం
- శాంతి ర్యాలీలో పాల్గొన్న కోదండరాం

3



## యూరియా సరఫరాలో జాప్యం లేకుండా

# చర్యలు తీసుకోవాలి

- ముందస్తు యూరియా నిల్వల కోసం కేంద్ర అధికారులతో సమన్వయం చేసుకోవాలి
- జూన్, జులై నెలలలో యూరియాకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది
- ఏప్రిల్, మే నెలల్లోనే నిల్వలు ఉంచుకున్నట్లైతే రైతులకు ఇబ్బందులుండవు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



2

# ముంబయి ఇండియన్స్ బోణీ

కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం

అదరగొట్టిన రోహిత్, రికెల్టన్..

తొలి వికెట్‌కు రికార్డ్ స్థాయిలో 148 పరుగుల భాగస్వామ్యం


2



## పైసా ఖర్చు లేకుండా

# ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం

- ఆసుపత్రుల్లో డాక్టర్లపై పనిభారం తగ్గించనున్నాం
- మెడికల్, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌ను విభజించనున్నాం
- తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మారుస్తున్నాం
- మహిళల రక్షణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్
- 102 సెంటర్ల ద్వారా 15 వేల మందికి డయాలసిస్ సేవలు అందిస్తున్నాం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



2



యుద్ధ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు జరిగిన ఈ ర్యాలీకి మద్ధతుగా టిఎఫ్టియూ రాష్ట్ర అధ్యక్షుడు డా.కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో చైతన్యపురి నుంచి చార్మినార్ వరకు వందల బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఇరుగు శ్రీధర్, ఉప్పల శ్రవణ్, వెంకన్న, కూర రమేశ్, నరేష్, సతీష్, అరుణ్, పరమేశ్, శివ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

- విశ్వంభర, హైదరాబాద్


# అసెంబ్లీలో నాటకీయ పరిణామాలు

- బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన, నినాదాలతో మార్మోగిన సభ
- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్
- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు సస్పెన్షన్ వేస్తూ స్పీకర్ నిర్ణయం
- అక్రమ మైనింగ్‌పై సభా సంఘం వేయాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్
- ఈ వ్యవహారంపై సభా సంఘం వేయాలని ప్రభుత్వానికి సూచించిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే
- కాళేశ్వరంపై విచారణ సీబీఐకి అప్పగించినా కేసీఆర్‌పై చర్యలేవన్న సీఎం రేవంత్ రెడ్డి
- దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీని కేసీఆర్ తుంగలో తొక్కారు
- దళిత నేత ప్రతిపక్ష నేతగా ఉండకూడదని బీఆర్ఎస్ కుట్ర చేసింది
- దళితుడు స్పీకర్‌గా ఉన్నారని శాసనసభకు కేసీఆర్ రావడం లేదు
- దళిత మంత్రిని అవమానించేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించాన్న రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రవర్తనశైలితో దుమారం
- అవమానించేట్లు వ్యవహరించడం, చేతి వేళ్లతో కాల్చేస్తామనే సూచనలు
- మండిపడ్డ మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి

2

## తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ


- కార్యకర్తలను పట్టించుకోని వాళ్లు, ఇబ్బంది పెట్టే నాయకులు పార్టీకి అవసరం లేదు
- కష్టపడిన వాళ్లను కాపాడుకుంటూ పని చేసిన వాళ్లను గుర్తించి పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తాం
- తెలుగుదేశం పార్టీ బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుంది
- మన ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు ఆ తర్వాత ఎన్నో రాష్ట్రాలకు రోల్ మోడల్ అయ్యాయి
- మహిళా సాధికారతకు తెచ్చిన డ్వాక్రా సంఘాలు దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచాయి
- అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదు
- తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన సీఎం చంద్రబాబు



10

## కేరళ అప్పు రూ.5లక్షల కోట్లు దాటింది

- రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం ఉంది
- మార్పు సందేశం స్పష్టంగా కనిపిస్తోంది
- ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములు రాష్ట్రాన్ని దోచుకున్నాయి
- కేరళ దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య చిక్కుకుపోయింది
- మేం అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



9

## సీఎం తమ్ముడు, బావమరిదిపై విచారణకు సిద్ధమా?

- నా కుటుంబంపై వచ్చిన ఆరోపణలకు విచారణకు సిద్ధం
- పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి రేవంత్‌రెడ్డి దొరికిపోయారు
- పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైంది
- తప్పు జరిగిందని సీఎం, మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకొన్నారు
- సభా సంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారు
- కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారు



2